ప్రజాశక్తి
శనివారం 28 అక్టోబర్ 2023 5 అనంతపురం





బైకు జాతాలో పాల్గొన్న నాయకులు

అధికారుల నాన్చుడు ధోరణి..!

కౌన్సిలర్ల మాట పెడచెవిన పెడుతున్న వైనం

కౌన్సిల్‌లో లేవనెత్తిన అంశాలపై చర్యలు అంతంత మాత్రమే

చాపకింద నీరులా పాలకవర్గంలో అంతర్గత పోరు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమస్యల పరిష్కారంలో నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పాలకవర్గంలో అంతర్గత పోరు ప్రారంభమైనట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై అధికారుల చర్యలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. కౌన్సిల్‌మీట్‌లో పాలకవర్గ సభ్యులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల క్రితం జరిగిన కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన అంశాలపై చేపట్టిన చర్యల వివరాలకై కార్పొరేటర్లు పట్టుబట్టారు. అంతేకాక సభ్యులు లేవనెత్తిన అంశాలపై మినిట్స్ లో నమోదు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్యాక్రాంతమైన మున్సిపల్ స్థలాల స్వాధీనానికి చర్యలు చేపట్టాలని మార్చి నెల సమావేశంలో కోరామని అయితే ఇంతవరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని కార్పొరేటర్లు అధికారులపై ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా సాధారణ సర్వసభ్య సమావేశం తర్వాత ప్రత్యేకించి పాలకవర్గం నాయకుడు అధికారులపై ఆగ్రహంగా ఉన్న సభ్యులను శాంత పరిచే దిశగా సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గంలో అంతర్గత పోరు నడుస్తోందన్న చర్చ సాగుతోంది. సూర్యానగర్ రోడ్డు విస్తరణపై సభ్యుడు లేవనెత్తిన అభ్యంతరాలను నివృత్తి చేసే దిశగా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు జరగకపోవడం గమనార్హం. ఇందుకు సంబంధించి టౌన్ ప్లానింగ్ విభాగం రూపొందించిన ప్లాన్ స్కెచ్‌పై అటు కమిషనర్ ఇటు మేయర్ వద్ద మార్పులు చేర్పులు సంప్రదింపులు పర్వం కొనసాగుతూనే ఉన్నట్లు సమాచారం. మురుగు కాలువ అష్టవంకరులు తిరుగుతూ వెళ్తుండటం తో మురుగునీటి ప్రవాహం సాఫీగా జరగదని అభిప్రాయ సభ్యుడు తన అభిప్రాయ వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈవిషయంపై సూపరింటెండెంట్ ఇంజనీర్ నాగమోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ, డిఇ శేఖర్ శుక్రవారం పరిశీలించారు. అయితే ఆక్రమణల తొలగింపులో వివక్ష చూపారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. దీంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ తన సమక్షంలోనే కొలతలు వేసి విస్తరించిన రోడ్డు 80 అడుగుల ప్రారంభం నుంచి చివరి వరకు ఉండేలా చూపించాలని పట్టుబడుతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో సూర్య నగర్ రోడ్డు విస్తరణ అంశం అనేక అనుమానాలు, సందేహాలకు తావిస్తోంది. ఇందులో కొందరు ఒత్తిళ్లకు తలొగ్గి ఆక్రమణ తొలగింపులో వివక్ష చూపారని అలాగే ముడుపులు చేతులు మారాయని ఆరోపణలు వినపడుతున్నాయి. అలాగే కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన పలు అంశాలపై ఇప్పటివరకు నిర్దిష్ట చర్యలు చేపట్టక పోవటమే పాలకవర్గంలో అంతర్గత పోరుకు దారితీస్తోందన్న వాదనలు వినవస్తున్నాయి దీనికి తోడు కొంతమంది అధికారుల వ్యవహార శైలి కూడా కారణమన్న అభిప్రాయాలు అటు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు పాలకవర్గ సభ్యులు అటు పాలకవర్గాన్ని ఇటు అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తూ తాము కౌన్సిల్‌లో లేవనెత్తిన అంశాలపై నిర్దిష్ట చర్యలు చేపట్టేలా ఒత్తిడి తెచ్చి ప్రజలకు తమ సత్తా తెలియచేయాలన్న సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. వీరి చర్యలు అటు పాలకవర్గంలోనూ ఇటు అధికార యంత్రాంగంలోనూ కలవరం రేపుతున్నాయి. ముమ్ముందు ఈ పరిణామాలు పాలకవర్గంలో కాక రేపుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలో తెలియక పాలకవర్గం అధికార యంత్రాంగం దిక్కుతోచనిస్థితిని ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఇంతకాలం జరిగిన సమావేశాలలో అప్పటికప్పుడు పనులు చేసేస్తామని, తమ దృష్టికి తెచ్చిందే తడువుగా పరిష్కరిస్తామని హామీలు ఇస్తూ అధికార యంత్రాంగం కాలం వెళ్లదీస్తుండేది. ఇకపై అధికారుల దాటవేత ధోరణిని సభ్యులు అంగీకరించే పరిస్థితి కన్పించడం లేదు.



నియోజకవర్గ రైతులకు సాగు నీరివ్వాలి

బైకుజాతాలో వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ నియోజకవర్గ రైతులకు సాగునీరిచ్చి ఆదుకోవాలని వ్యవసాయకార్మికసంఘం, కౌలురైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సాగునీరివ్వాలన్న డిమాండ్‌తో వ్యకాసం, కౌలురైతుసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బైకుజాతాను ఉరవకొండ ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభించారు. మండల పరిధిలోని ముష్టూరు, ఇంద్రావతి, మోపిడి, అమిద్యాల, రాకెట్ల గ్రామాలతో పాటు విడపనకల్లు మండల పరిధిలోని ఉండబండ, పాల్తూరు, కరకముక్కల, హావళిగ, విడపనకల్ గ్రామాలలో బైకుజాత కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హెచ్ఎల్‌సి, జిబిసి, హంద్రీనీవా కాలువల కింద సుమారు లక్ష ఎకరాలకు పైగా మిర్చి, పత్తి, వేరుశెనగ, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేశారన్నారు. ఎకరాకు మిరపకు 80 వేల రూపాయల పెట్టుబడి పెట్టారని, కౌలు రైతులు పెట్టుబడితో పాటు రూ. 20వేల నుండి 50 వేల రూపాయల వరకు ముందస్తు కౌలు చెల్లించి పంటలు సాగు చేశారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు తుంగభద్రలో నీళ్లు లేవందున ఈ సంవత్సరం పంటలకు సాగునీరు ఇవ్వలేమని జూలై నెలలో ఆరుతడి పంటలకు మాత్రమే సాగునీరు ఇవ్వగలమని ప్రకటించారన్నారు. ఇలా అయితే లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కౌలు చెల్లించిన కాయ, పూత దశలో ఉన్న మిర్చి పంటను రైతులు ఏ విధంగా కాపాడుకుంటారని ప్రశ్నించారు. పాలకులు కనీసం రైతులకు భరోసా ఇచ్చే పరిస్థితిలో కూడా లేరన్నారు. జిల్లాలో ఆగస్టు,సెప్టెంబర్ నెలలో 19 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారిలో 12 మంది కౌలు రైతులే ఉన్నారన్నారు. అప్పుల భారం పెరిగిందని ప్రభుత్వం పంటలు పూర్వయోజనదరకు ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించి సాగునీరు ఇచ్చి రైతాంగానికి ధైర్యాన్ని, భరోసా ఇవ్వడంతో పాటు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ లో వేసిన మెట్ట పంటలు ఆగస్టు సెప్టెంబర్ నెలలో వర్షాభావ పరిస్థితుల వల్ల చేతికందే పరిస్థితి లేదన్నారు. వేరుశెనగకు ఎకరాకు రూ. 30వేలు పెట్టుబడి పెట్టారని, కుటుంబ శ్రమతో పాటు పెట్టుబడికి తెచ్చిన పెట్టుబడికి వడ్డీలు తడిసి అప్పుల భారం పెరిగిందని అన్నారు. మెట్ట రైతులకు ఎకరాకు రూ. 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, విద్యుత్ కోతలు లేకుండా 9 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రబీలో సాగు చేసిన పప్పు శనగ పంట మొలక దశలోనే వర్షాభావం చేత మొలకెత్తలేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, రైతు సంఘం తాలూకా నాయకులు సీనప్ప, రైతుసంఘం కూడేరు మండల కార్యదర్శి వెంకటేష్, ఆవాస సంఘాల నాయకులు మురళి, రవికుమార్, వీరాంజినేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ -2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఎస్ఎస్ఆర్ -2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి శుక్రవారం విడుదల చేశారు. ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా జిల్లాలో 19,77,660 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. 2,213 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 9,85,652 మంది, మహిళా ఓటర్లు 9,91,776 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 232 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో భాగంగా ఓటర్ల జాబితాలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వ తేదీలోపు తెలియజేయాలన్నారు. అర్హులై ఉండి ఎవరికైనా ఓటరు జాబితాలో పేరు రాకపోయినా, వారి పేరు తొలగించినా ఆన్‌లైన్ ద్వారా కూడా క్లెయిమ్స్, అభ్యంతరాలు తెలియజేయవచ్చన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో ఈఆర్వోలు డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లను విడుదల చేసి ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంలో 296 పోలింగ్ స్టేషన్‌లు, పురుషులు 1,29,342, మహిళలు 1,29,456, థర్డ్ జెండర్ 28 మంది కలిపి మొత్తం 2,58,826 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో 259 పోలింగ్ స్టేషన్‌లకు గాను పురుషులు 1,08,848, మహిళలు 1,09,761, థర్డ్ జెండర్ 28 మంది మొత్తం కలిపి 2,18,637 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఈడిటిలు సుజాత, వెంకటేష్, సువర్ణ, రామకష్ణ, నాగేంద్ర, విజయకుమార్, మునీంద్ర పాల్గొన్నారు.

పిఎంఇజిపి, స్టాండప్ ఇండియా కింద రుణాల మంజూరుకు చర్యలు

కలెక్టర్ ఎం.గౌతమి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పిఎంఇజిపి, స్టాండప్ ఇండియా పథకాల కింద లక్ష్యానికి అనుగుణంగా విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం స్థానికకలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 46వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఇపిసి) సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టాండప్ ఇండియా పథకం కింద పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల ద్వారా రుణాలను అందించేలా అన్ని రకాలుగా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2015-20 ఇండస్ట్రియల్ పాలసీలో 3 యూనిట్లకు రూ.16.22 లక్షలు, 2020-23లో 3 యూనిట్లకు రూ.1.57 కోట్లు, జగనన్న బడుగు వికాసం క్రింద 2 యూనిట్లకు రూ.22.79 లక్షలు సబ్సిడీ మంజూరుకు ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. పిఎంఈజిపి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 654 దరఖాస్తులను వివిధ బ్యాంకులకు పంపించగా, నిర్దేశించిన 246 యూనిట్లుకు 138 యూనిట్లు గ్రౌండింగ్ ఉండగా 218 యూనిట్లు శాంక్షన్ దశలలో ఉన్నాయన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా చేరుకోవాలని కెవిఐబి, కెవిఐసి, బ్యాంకు అధికారులను ఆదేశించారు. రాప్తాడు పారిశ్రామికవాడలో ఐఏఎల్‌ఏ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, సోషల్ వెల్ఫర్ జెడి మధుసూదన్ రావు, ఎల్‌డిఎం సత్యరాజ్, పరిశ్రమల శాఖ ఏడీ రాజశేఖర్ రెడ్డి, డిటిడబ్ల్యూఒ అన్నాదొర, ఎపిఐఐసి డిజెడ్ఎం నాగార్జున రావు, ప్యాప్సి ప్రెసిడెంట్ శేషాంజనేయులు, ప్యాప్సియ ప్రతినిధి నాగరాజు, ఎపిఎస్ఎఫ్‌సి బిఎమ్ మహేష్, ఖాదీ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఐజయ్య, జిల్లా పంచాయతీ శాఖ ఏవో విశ్వనాథరెడ్డి, ఎపిపిసిబి ఈఈ కిశోర్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట కొనుగోలుకు చర్యలు : జెసి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

జిల్లాలో పత్తి పంట కొనుగోలు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో పత్తి పంట కొనుగోలుపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వం పత్తి పంటకు రూ.7,020 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి పంటను కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలను ప్రకటించే అవకాశం ఉందన్నారు. జిల్లాలో రైతు భరోసా కేంద్రాలలో నవంబర్ 1 నుంచి రైతుల రిజిస్ట్రేషన్ ప్రారంభించేలా చూడాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధరతో పత్తి పంటను కొనుగోలు చేస్తుందని రైతులకు తెలపాలన్నారు. ఈ సమావేశంలో అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్కెటింగ్ ఏడీ చౌదరి, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనాథ్ రెడ్డి, కాటన్ కార్పొరేషన్ కమర్షియల్ ఆఫీసర్ బాల నరసింహ నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ డైరెక్టర్‌గా ఎన్.విశాలి

ప్రజాశక్తి-అనంతపురం



ఎన్.విశాలి

జెఎన్‌టియు ఉపకులపతి జి.రంగజనార్ధన ఆదేశాల మేరకు ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ డైరెక్టర్‌గా ఎన్.విశాలిని నియమిస్తూ రిజిస్ట్రార్ సి.శశిధర్ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేశారు. వీరితోపాటు కలిగిరి జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఎన్.దేవన్నను అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్‌గా బదిలీ చేశారు. అదేవిధంగా పులివెందుల జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల జి.యస్.యస్. రాజుని వర్సిటీ పరీక్షల విభాగం అడిషనల్ కంట్రోలర్‌గా నియమించారు. వర్సిటీ పరీక్షల విభాగంలో అడిషనల్ కంట్రోలర్‌గా ఉన్న కె.జయలక్ష్మిని అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు. కలికిరి జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగ ప్రొఫెసర్ వి.నాగ ప్రసాద్‌నాయుడుకు పదోన్నతి కల్పించి కలికిరి ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగాధిపతిగా నియమించారు. వీరితోపాటు పలువురిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పట్టణ బ్యాంకు పాలకవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి-గుత్తి



ఏకగ్రీవంగా ఎన్నికైన టౌన్ బ్యాంకు డైరెక్టర్లు, (ఇన్‌సెట్‌లో) అధ్యక్షులు ఎస్.అబ్దుల్‌జిలాన్

ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. వచ్చేనెల 5వ తేదీన ఎన్నికలు జరగాల్సి ఉండగా ప్రస్తుత టౌన్ బ్యాంక్ అధ్యక్షులు ఎస్.అబ్దుల్‌జిలాన్ ప్యానల్ సంబంధించి 12 మంది డైరెక్టర్లు, మరో నలుగురు ఇండిపెండెంట్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే నలుగురు ఇండిపెండెంట్లు నామినేషన్లు ఉపసంహరించకోవడంతో అబ్దుల్ జిలాన్ ప్యానల్ కు సంబంధించి 12 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి బండి సత్యనారాయణరెడ్డి ప్రకటించారు. వరుసగా ఐదోసారి ఎస్.అబ్దుల్ జిలాన్ అధ్యక్షులుగా లాంచనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అబ్దుల్ జిలాన్‌తోపాటు నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను పలువురు అభినందించారు.

వాల్మీకి జయంతిని రాజకీయం చేయడం తగదు

విప్ కాపు రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం



సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వాల్మీకి జయంతిని నిర్వహిస్తుంటే కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం బహిష్కరిస్తామని ప్రకటించడం తగదని విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని శనివారం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం బిజెపితో సీట్ల సర్దుబాటు, పొత్తు పెట్టుకుని కేంద్రంలో, రాష్ట్రంలోనూ అధికారం పంచుకుని ఏం చేసిందని ప్రశ్నించారు. వారికి నిజంగా చిత్తశుద్ధి ఉండే ఉంటే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వారన్నారు. ఐదేళ్లు కాలయాపన చేసి టిడిపి బిజెపితో విభేదాలు వచ్చాక ప్రధాని మోదీని విమర్శించి జంతర్‌మంతర్ వద్ద ధర్మ పోరాట దీక్ష చేయడం, అమిత్ షా పై రాళు రువ్వడం తప్ప ఇంకేమీ చేయలేదన్నారు. కాలవ శ్రీనివాసులు క్యాబినెట్ మంత్రిగా ఉండి ఏం చేయకుండా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేయలేక వదిలేశారన్నారు. అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక వాల్మీకులకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. ఆ సామాజిక వర్గానికి ఎంపీ, ఎమ్మెల్యేలు, మంత్రి, జడ్పి ఛైర్‌పర్సన్, ఎడిసిసి ఛైర్‌పర్సన్‌తోపాటు మంగమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందని గుర్తు చేశారు. వాల్మీకి జయంతిని చిత్తశుద్ధితో జరుపుకునే హక్కు తమకుందన్నారు. వాల్మీకులను వెన్నుపోటు పొడిచిన టిడిపి, కాలవ శ్రీనివాసులకు లేదన్నారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ కన్వీనర్ ఆరవ శివప్ప, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసులు, రాయదుర్గం పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత నిరసనలను అడ్డుకోవడం సరికాదు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.వెంకటనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



డిఇకి వినతిపత్రం అందజేస్తున్న మీటర్ రీడర్లు, నాయకులు

విద్యుత్ శాఖలో పని చేస్తున్న మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్న కార్మికులను ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులతో అడ్డుకోవడం సరికాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.వెంకట నారాయణ అన్నారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్స్ సమస్యలపై యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ మీటర్ రీడర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఎస్ఇ కార్యాలయం నుంచి కర్నూల్ వరకు బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని సిఐటియు నాయకులు ప్రారంభించారు. కార్యాలయ డిఇని కలిసి బైక్ ర్యాలీకి మీటర్ రీడర్స్ వెళుతున్నారని విజ్ఞాపక పత్రం అందజేశారు. అక్కడి నుంచి కార్మికులు బైక్ ర్యాలీగా బయలు దేరారు. అయితే నగరంలోని పోలీసులు వారిని అడ్డుకుని బైక్ ర్యాలీకి అనుమతి లేదంటూ మీటర్ రీడర్‌లు, నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటనారాయణ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో 3800 మీటర్ రీడర్‌లు పని చేస్తున్నారని తెలిపారు. పీస్ రేట్ పద్ధతిలో ఒకొక్క కరెంట్ బిల్లుకు రూ.3 నుంచి రూ.4 వరకు వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. మీటర్ రీడర్స్‌కు ఎలాంటి సెలవులు ఉండవన్నారు. నెల రోజులు పనిని ఏడు రోజుల్లో చేయాలని మీటర్ రీడర్‌లపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్స్ ఉపాధికి ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం దృష్టికి శాంతియుత పద్ధతిలో సమస్యలు తెలిపేందుకు వెళుతున్న క్రమంలో పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉధృత పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు కిరణ్, సత్యసాయి జిల్లా యూనియన్ నాయకులు శాన్వాస్ సలీం, బాబ్జాన్, రవీంద్ర, అనిల్, రామంజి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్

విద్యార్థి యువజన సంఘాల నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం



విలేకరులతో మాట్లాడుతున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు

కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ చేపట్టనున్నట్లు విద్యార్థి యువజన సంఘాల నాయకులు తెలిపారు శుక్రవారం పట్టణంలోని ఎన్‌జిఒ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయస్వామి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సురేష్‌యాదవ్, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ మాట్లాడుతూ సిఎం జగన్ కేంద్ర ప్రభుత్వానికి వత్తాసుగా పని చేస్తూ రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థి, యువజన నాయకులు 32 మంది ప్రాణత్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరణకు పూనుకోవడం బాధాకరమన్నారు. ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ వామపక్ష, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేయబట్టి నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరక అమలు చేయలేదన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. సిఎం జగన్ కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతురాయడు, నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, ఎఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కుమార్ నాయక్, పిడిఎస్‌యు నియోజకవర్గ నాయకులు మహేంద్ర, ఎఐఎస్ఎఫ్ నాయకులు నవనీత్‌రెడ్డి, మల్లికార్జున, చిరంజీవి, సుదీప్, జగన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్, వివేక్, అనిల్, లోకి, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆయుధాలపై అవగాహన ఉండాలి

ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్



అనంతపురంలో ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సూచించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న ఇండోర్ స్టేడియంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పోలీసులు తమ దైనందిన విధుల్లో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ప్రదర్శనలో ఉంచారు. సుశిక్షితులైన సిబ్బందితో సందర్శనకు విచ్చేసిన ప్రజలకు ఆయుధాల గురించి వివరించారు. ఏ సందర్భంలో ఏ ఆయుధం వినియోగిస్తారు, వాటి పనితీరు గురించి విద్యార్థులకు ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఏఆర్ డీఎస్పీ మునిరాజ్, ఆర్ఐలు కె.రాముడు, కె.హరికృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్, పలువురు ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నగరంలోని డిగ్రీ కళాశాలల విద్యార్థులకు, పోలీసు సిబ్బందికి వేర్వేరు అంశాలపై వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈపోటీలను ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ పర్యవేక్షించారు. శుక్రవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో డిగ్రీ విద్యార్థులకు 'ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అబ్యూస్ అండ్ సోషియల్ రోల్' అనే అంశంపై, పోలీసులకు 'రోల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సోషియల్ మీడియా అబ్యూస్ అండ్ సైబర్ ఫ్రాడ్స్' అనే అంశంపై వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ విధానంపై కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లోని వైర్‌లెస్ సెట్ ద్వారా తక్షణం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్లకు అత్యవసర సమాచారాన్ని పంపే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా వైర్‌లెస్ సెట్‌ను వాడే విధానాన్ని విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా వివరించారు. అంతేకాక రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, ఘర్షణలు, గొడవలు, అత్యవసర వైద్యసాయం, అత్యాచార ఘటనలు జరిగినప్పుడు తక్షణమే దిశా చట్టం యాప్‌ను, అత్యవసర కాల్ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పోలీస్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మన్న, రాధాకృష్ణ పురపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకుని విద్యలో బంగారు భవితకు బాటలు వేసుకోవాలని ఎస్ఐ రామకృష్ణయ్య సూచించారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో చట్టాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫోక్స్ చట్టం, దిశా యాప్‌ల గురించి వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇమాన్‌సాబ్, శంకర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్, నాగరాజు, రమేష్‌నాయక్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మండలంలోని జంతలూరు అప్పర్ ప్రైమరీ స్కూల్, రోటరీపురం హైస్కూల్ విద్యార్థులకు స్థానిక బెటాలియన్ ఆవరణంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఆర్.గంగాధర్‌రావు పోలీసులు ఉపయోగించే ఆయుధాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ డి.నాగేశ్వరప్ప, ఆర్ఐలు బి.రాము, ఎస్.నాగేంద్ర, బి.లోకేశ్వరనాయుడు, సీతారామారావు, ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : ప్రతి విద్యార్థి విద్యాదశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రూరల్ ఎస్ఐ సుధాకర్ పిలుపునిచ్చారు. పోలీసు సంస్మరణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక నారాయణ పాఠశాల విద్యార్థులకు పోలీసుస్టేషన్‌లో చట్టాలు, పోలీసులు వాడే ఆయుధాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

అనంతపురం క్రైం : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ వెంకటేష్‌నాయక్ తెలిపిన వివరాల మేరకు.. స్థానిక జాతీయ రహదారిపై కక్కలపల్లి క్రాస్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆపకుండా వెళ్లిపోయింది. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడి గుండెపై పద్దు అనే పచ్చబొట్టు, చేతికి ఎరుపు, పసుపు రంగుల్లో దారాలు ఉన్నట్లు తెలిపారు. సమాచారం తెలిస్తే ట్రాఫిక్ సీఐ నెంబర్ 93460 10570కు ఫోన్ చేయాలన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని సుంకేసుపల్లి గ్రామం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. పక్కాగా అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వాహనాలు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జీవో 21ను రద్దు చేయాల్సిందే..

సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆటో కార్మికులకు నష్టదాయకంగా ప్రభుత్వం తీసుకొచ్చిన 21 జిఓను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో భగత్‌సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధిక మంది యువత ఆటో రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు. అలా కాదని చలానాలు, ట్యాక్స్‌లతో భారాలు మోపడం సరికాదన్నారు. తక్షణమే 21 జిఓను రద్దు చేయాలన్నారు. ప్రస్తుతం ఆటోలపై ఉన్న ఈ చలానాలు ఎత్తి వేయాలన్నారు. నగరంలో ఆటో డ్రైవర్‌లకు ఇబ్బంది పెడుతున్న రాపిడ్ గురించి పరిశీలించాలన్నారు. ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు షేక్ ఆజాంబాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్టీఆర్ శీనా, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు ఆదినారాయణ, నాగరాజు, శివ ప్రసాద్, నందమూరి శీనా, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి..

విప్ కాపు రామచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

వైసిపి అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి మళ్లీ గెలిపిస్తామని విప్ కాపు రామచంద్రారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని బండూరు పంచాయతీ పరిధిలో ఉన్న దేవగిరి గ్రామంలో నిర్మించిన సచివాలయం, ఆర్‌బికె, హెల్త్ సెంటర్లను సర్పంచి రాధిక ఆధ్వర్యంలో ఎంపీ తలారి రంగయ్యతో కలిసి ప్రారంభించారు. ముందుగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రజల ఇళ్ల వద్దకే వలంటీర్లు వెళ్లి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలన్నీ తిరిగి అమలు కావాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య మాట్లాడుతూ మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు టిడిపి హయాంలో మంత్రిగా పని చేసినా నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు. అంతేగాకుండా టిడిపి అధినేత చంద్రబాబు అంతులేని అవినీతికి పాల్పడటం వల్లే నేడు జైలులో ఉన్నాడన్నారు. ఈనేపథ్యంలో ఆయన సతీమణి నారా భువనేశ్వరి సత్యం గెలవాలి.. న్యాయం గెలవాలని అంటూ సభలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, ఎంపిపి ఉమారాల్, ఎంపీపీ పద్మ, ఉప ఎంపీపీ కె.రమేష్ బండూరి, ఎంపిటిసి హనుమేష్, హరేసముద్రం సర్పంచి తిప్పేస్వామి, ఉంతకల్లు సర్పంచి యోగేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు లోకేష్, రాజ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు, సామాజిక తనిఖీపై గ్రామసభ

ఉరవకొండ : ఈ క్రాప్ నమోదు సామాజిక తనిఖీపై విడపనకల్ మండల పరిధిలోని కరకముక్కల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పిన్నయ్య ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకూ ఈ క్రాప్ నమోదు చేసిన పంటల వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులకు ఏమైనా అనుమానాలు, అభ్యంతరాలు ఉంటే సరిచేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య, ఎఇఒ ప్రసాద్, ఎంపిడిఒ సురేఖ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పౌష్టికాహార పాకెట్లు పంపిణీ

ఉరవకొండ : పట్టణ శివారులో మిరప పంట సాగు చేస్తున్న రైతు కుటుంబాలకు జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దేవుళ్లకు అన్నప్రసాదాం కార్యక్రమంలో భాగంగా ఎంపిపి చందా చంద్రమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహార పాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జైకిసాన్ ఫౌండేషన్ నాగమల్లి ఓబులేష్, ప్రభుత్వ బాలుర కళాశాల కో ఆర్డినేటర్ ఖాదర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్తాఫ్, వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ వాలంటరీ జయదీప్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నరసింహా, మనోజ్, అరవింద్, పరశురాం, మధు, జైకిసాన్ సభ్యులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు తీయించుకోండి : ఎపిడి

పుట్లూరు : గ్రామాల్లో ఇంకుడు గుంతలు తోయించాలని ఎపిడి వెంకటరత్నం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు తీయించాలన్నారు. అలాగే ఉపాధి కూలీల సంఖ్య పెంచడంతోపాటు ఎప్పటికప్పుడు చేసిన పనుల గురించి ఫైళ్లు తయారు చేసి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒలు చెన్నకేశవ, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్ సిఐని కలిసిన వైసిపి నాయకులు

ఉరవకొండ : ఇటీవల ఉరవకొండ రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్‌కుమార్‌ను విడపనకల్ మండల వైసిపి నాయకులు భుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి, జడ్పిటిసి హనుమంతు, మండల అధ్యక్షుడు బసన్న, విడపనకల్ వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, గాజుల చిన్న వెంకటేష్, ఎంపిటిసి ఓబులేష్, సర్పంచి రామాంజనేయులురెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు లతీఫ్, వైసిపి నాయకులు హంపయ్య, ప్రసాద్, అశోక్‌రెడ్డి, ఉమాశంకర్, రామాంజనేయులు, శంకర్‌గౌడ్, సత్తి, కొల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని జడ్జికి వినతి

ఉరవకొండ : పట్టణంతోపాటు పాతపేట కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని ఉరవకొండ కోర్టు సివిల్ జడ్జికి పాతపేట కాలనీ వాసులు శుక్రవారం కోర్టులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తమ కాలనీకి 8రోజులకు ఒకసారి కూడా నీరు సరఫరా కావడం లేదని వాపోయారు. వచ్చిన నీరు కూడా కలుషితమై వస్తోందన్నారు. తద్వారా అనేకమంది అనారోగ్యాలకు గురవుతున్నామన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. దాదాపు 500 కుటుంబాలు ఉన్న కాలనీలో సకాలంలో నీరు సరఫరా చేసేందుకు చర్యలు తసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

98 ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని వినతి

రాయదుర్గం : రాష్ట్రవ్యాప్తంగా 1995 డీఎస్సీ ద్వారా ఎంపికై ఎంటిఎస్ విధానంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని 98 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులు విప్ కాపు రామచంద్రారెడ్డికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 31న జరగబోయే క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యను సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. విందుకు విప్ కాపు స్పందిస్తూ ఖచ్చితంగా సమస్యను సీఎం జగనన్న దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1998 డీఎస్సీ ఉపాధ్యాయులు శర్మస్‌సాహెబ్, ముష్టూరు రెడ్డి, యూనస్, సాయిరాం, చంద్రశేఖర్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ


అనంతపురం : మండల పరిధిలోని ఉప్పరపల్లి, కందుకూరు గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలను అనంతపురం రూరల్ మండల వ్యవసాయ అధికారిణి జి.శశికళ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 ఖరీఫ్ ఈపంట నమోదు జాబితాను సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఆయా జాబితాలపై రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ, అగ్రికల్చర్ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

నార్పలలో 'నా భూమి-నా దేశం'

నార్పల : మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం నా భూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి సేకరించిన మట్టిని కలశంలో నిక్షిప్తం చేసి దేశ రాజధాని ఢిల్లీకి పంపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు బూసిగాని నాగేశ్వరావు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్‌పర్సన్ వేదాంత నాగరత్నం, నార్పల సర్పంచి సుప్రియ, ఉప సర్పంచి శ్రీరాములు, మండల ప్రత్యేక అధికారి మహమ్మద్ రఫీ, తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఒ దివాకర్, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, గ్రామ పెద్దలు శివయ్య, నాగరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై దాడులు

బుక్కరాయసముద్రం : మండలంలోని రెడ్డిపల్లి ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నదాత ఎరువుల దుకాణంలో రూ.28,288 విలువజేసే 13.1 లీటర్లు, ఉమేష్ చంద్ర దుకాణంలో రూ.36,700 విలువజేసే పురుగు మందులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామారావు, వ్యవసాయ అధికారి వాసుప్రకాష్, డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ అధికారిణి డి.విజయలక్ష్మి, మండల వ్యవసాయధికారి శ్యాంసుందర్‌రెడ్డి, విజిలెన్స్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు



ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రియా ఆసుపత్రి ప్రారంభం

అనంతపురం : పట్టణంలోని సప్తగిరి సర్కిల్ లో నూతనంగా నిర్మించిన రియా ఆస్పత్రిని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఆర్డీటీ డైరక్టర్ మాంఛూ ఫెర్రర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనార్థన పల్లి లక్ష్మీ ప్రసాద్, ఆస్పత్రి నిర్వాహకులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను సజావుగా పూర్తి చేయాలి : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ : ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని సజావుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ఈవీఎం గోడౌన్‌లోని ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

నర్సరీలను రిజిస్టర్ చేసుకోవాలి

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఉద్యాన శాఖ విభాగం ఆదేశానుసారం నర్సరీ యజమానులు తమ నర్సరీలను రిజిస్ట్రేషన్ చేయించుకుని లైసెన్స్ పొందాలని హార్టికల్చర్ విస్తరణ అధికారి శ్రీనివాసులు సూచించారు. ప్రజాశక్తితో ప్రచురితమైన నర్సరీలపై చర్యలేవీ అనే వార్తకు అధికారులు స్పందించారు. ఈమేరకు శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన నర్సరీలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలు ఏర్పాటు చేసుకునే యజమానులు నర్సరీ చట్టం నెం.13 ఆఫ్ 2010 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది భాగ్యలక్ష్మి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ

ఆత్మకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉప విద్యాశాఖ అధికారిణి పద్మప్రియ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా బోధనపై ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నరసింహారెడ్డి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగు నీరివ్వడమే లక్ష్యం

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండలంలోని రైతులకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని మిడుతూరు గ్రామం వద్ద హెచ్‌ఎల్‌సిలో గంగపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరుగకుండా సిఎం జగన్ చూసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరభారెడ్డి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, పుట్లూరు కృష్ణారెడ్డి, మిడుతూరు సర్పంచి రామాంజులరెడ్డి, గోపీ, చిట్టూరు నాగభూషణ, దిమ్మగుడి మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, కొండూరు దేవమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సోదనపల్లిలో ప్రజావేదిక-రచ్చబండ

ప్రజాశక్తి-నార్పల

బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సోదనపల్లి గ్రామంలో ప్రజావేదిక-రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలం మాట్లాడుతూ నియంతలను తలదన్నే విధంగా ప్రతిపక్షాలు, ప్రజలను పీడిస్తున్న సైకో జగన్‌కు త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబుకు జైల్లో భద్రత కరువైందన్నారు. ఎందుకంటే ఎంపీ గోరంట్ల మాదవ్ చేసిన వ్యాఖ్యలు బలాన్ని చేకూరుస్తున్నాయన్నారు. మాధవ్ ఇలాగే మాట్లాడితే నడిరోడ్డుపై ప్రజలు కొట్టే పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, వెంకటనారాయణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, జాఫర్, లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, ఓబిరెడ్డి, గోపాల్, పప్పూరు సత్తి, గుత్తానాయుడు, రమణ, భార్గవ్, నాగేష్, రమేష్, కుమార్, శివ, కాటమయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీల బ్రోచర్ విడుదల

ప్రజాశక్తి-అనంతపురం



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

నవంబర్ 26న అనంతపురంలోని కెఎస్ఎన్ డిగ్రీ, పీజీ మహిళా కళాశాల వేదికగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ సారథ్యంలో ఆల్ అనంతపురం జిల్లా చెస్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్కూల్స్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్-2023కుసంబంధించిన బ్రోచర్లను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆల్ అనంతపురం చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి ఉదయ్‌కుమార్‌నాయుడు, ఛైర్మన్ బాలరాజు మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 200 మందికిపైగా క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. పాల్గొనున్న క్రీడాకారులు రూ.500 ప్రవేశం చెల్లించి నవంబర్ 15వ తేదీలోపు apchess.org websiteలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య, జిల్లా క్రీడల డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి.నరసింహారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసప్రసాద్, స్పాన్సర్ ఈపూరి రవికుమార్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ గోవిందరాజులు, ఈపూరి కుసుమాంబ, టోర్నమెంట్ డైరెక్టర్ అమ్మినేని ఉదయ్‌కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి



ఆందోళన చేస్తున్న విద్యార్థినులు, అధ్యాపకులు


గుత్తి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంగీత్‌నాయక్‌పై చర్యలు తీసుకోవాలని అధ్యాపకులు, విద్యార్థినులు శుక్రవారం కళాశాలలో ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వెళ్లి సీఐ ఎం.వెంకటరామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ అధ్యాపకులను వేధింపులకు గురి చేస్తున్నారని, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని సిఐకు తెలిపారు. అనవసరంగా సస్పెన్షన్ చేస్తామని, నోటీసులు ఇస్తామని ప్రిన్సిపాల్ బెదిరిస్తున్నారని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో సీఐ కళాశాలకు వెళ్లి విచారించారు.

చంద్రబాబు ప్రాణాలకు ముప్పు : 'కాలవ'

ప్రజాశక్తి-రాయదుర్గం

రాజమండ్రి జైలులో చంద్రబాబు ప్రాణాలకు ప్రాణహాని పొంచి ఉందని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని సీతారామాంజినేయ కళ్యాణ మంటపంలో టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కాలవ మాట్లాడుతూ చంద్రబాబు జైల్లో అడుగుపెట్టిన సమయంలో లోపలి ఫొటోలు బయటకు ఎలా వచ్చాయో ఇంత వరకూ జైలు అధికారులు చెప్పలేక పోతున్నారన్నారు. జైలు ఆవరణలో డ్రోన్ కెమెరాను ఉపయోగించడం వల్లే ఫొటోలు వచ్చాయన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సరఫరా చేసి పట్టుబడిన వైసిపి సానుభూతిపరులు చాలామంది రాజమండ్రి సెంట్రల్ జైల్లోనే ఉన్నారన్నారు. కొందరు తీవ్రవాదులు కూడా అక్కడే ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు తలపెట్టరని ఎవరు గ్యారెంటీ ఇస్తారని ప్రశ్నించారు. అంతేగాకుండా వైసిపి నాయకుల ప్రవర్తన చూస్తుంటే చంద్రబాబుకు భద్రత లేదని చాలా స్పష్టంగా అర్థమవుతోందన్నారు. తాజాగా హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ చంద్రబాబు చస్తాడు అంటూ చేసిన వ్యాఖ్యలు తమ అనుమానాలను మరింత బలపరుస్తున్నాయన్నారు. ఇప్పటికైనా స్పందించి చంద్రబాబు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి నాగరాజు, హనుమంతు, హనుమంతురెడ్డి, బలరామిరెడ్డి, గిరిమల్లప్ప, లాలెప్ప, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సలర్ భారతి, సంపత్‌కుమారి, మోహన్‌రెడ్డి, దనుంజయ్య, కేశవరెడ్డి, మారుతీప్రసాద్, ఆనందరాజు, గొల్ల నాగరాజు, సిద్దప్ప, ఇనాయత్ బాషా, పురుషోత్తం, కాలవ సన్నన్న, మల్లికార్జున, ఉస్మాన్, అప్పారాడు, వెంకటేశులు, వన్నూర్‌రెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

వైసిపిది బూటకపు సామాజిక సాధికార యాత్ర



మాట్లాడుతున్న లక్ష్మీనరసింహులు

అనంతపురం : వైసిపి ప్రభుత్వం బూటకపు సామాజిక సాధికార యాత్ర చేపట్టిందని టిడిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీ నరసింహులు విమర్శించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వైసిపి ప్రభుత్వం ఎన్నిడ్రామాలు ఆడినా ప్రజల ముందు అట్టర్ ప్లాప్ తప్ప హిట్టు దక్కదన్నారు. గతంలో ఇలాగే సామాజిక బస్సుయాత్ర పేరుతో వచ్చారని, మళ్లీ ఇప్పుడు కొత్తగా సామాజిక సాధికార యాత్ర ఎందుకు చేపట్టారో అర్థం కావడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10 శాతం తగ్గించి ద్రోహం చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నిధులు మళ్లించి సామాజిక సాధికార అంటూ నాటకాలు ఆడడం అట్టడుగు వర్గాలు గ్రహించాయన్నారు. బూటకపు యాత్రలు ఎన్ని చేసినా వైసిపికి ఇవే చివరి ఎన్నికలు అన్నారు.

అందరికీ ఆరోగ్యం సిఎం జగన్ లక్ష్యం

'ఆరోగ్య సురక్ష'లో మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్యసేవలు అందించాలన్నదే సిఎం జగన్ సంకల్పమని మేయర్ మహమ్మద్ వసీం అన్నారు. శుక్రవారం నగరంలోని 4, 24వ సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను మేయర్ పరిశీలించారు. ఇందులో భాగంగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలతో వైద్యసేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని ప్రజా ఆరోగ్య వ్యవస్థను సిఎం జగన్ తొసుకొచ్చారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్యం వివరాలను ముందస్తుగానే సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయ భాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్ల కుమారమ్మ, నాగమణి, కో అప్షన్ మెంబర్ ఉమామహేశ్వరి, ఎంహెచ్ఓ గంగాధర్‌రెడ్డి, సచివాలయ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : పేదలు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా, ఇంటి వద్దకే వైద్యాన్ని అందిస్తున్న ఏకైక సిఎం జగన్ అని వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 2వ గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న



ఆరోగ్య సురక్షను పరిశీలిస్తున్న మేయర్‌వసీం



నార్పలలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివాకర్, తహశీల్దార్ హరికుమార్, సర్పంచు సుప్రియ, ఉపసర్పంచి శ్రీరాములు, మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, కార్యదర్శులు పరశురాముడు, చరణ్, వైద్యులు ప్రవీణ్‌కుమార్, రవిశంకర్, సిహెచ్ఓ బాలాజీ, సూపర్‌వైజర్లు అకులప్ప, నాయకులు మన్నీల శివయ్య, భాస్కర్‌నాయుడు, భాస్కర్‌రెడ్డి, చికెన్ గోపాల్, రమేష్, మల్లికార్జున, శివమోహన్, మల్లికార్జున, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండలంలోని వడియంపేట సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సునీత, వైస్ ఎంపిపి రాంగోపాల్, సర్పంచులు నాగార్జున, ఎర్రిస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఇబి.దేవి, జిల్లా ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాం నోడల్ అధికారి సుజాత, జిల్లా మలేరియా అధికారి ఓబులు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీదేవి, స్వాతిలక్ష్మి, శ్రీ హర్ష, తహేరున్నీసా, జిలాన్, ఎంపిడిఓ తేజోష్ణ, తహశీల్దార్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మాధవ్‌కు రాజకీయ సమాధే...

నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం



హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్‌కు త్వరలో రాజకీయ సమాధి తప్పదని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. శింగనమలలో వైసిపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రకు జనం కరువవడంతో ఆ పార్టీ నాయకులు అలా మాట్లాడుతున్నారన్నారు. టిడిపితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిన చంద్రబాబుపై ఎంపీ గోరంట్ల మాధవ్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. చంద్రబాబును విమర్శించే అర్హత గోరంట్ల మాధవ్‌కు లేదన్నారు. మాధవ్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. వైసిపీ పార్టీలో అతనికి ప్రాధాన్యత లేదని, జగన్ వద్ద మెప్పు పొందడానికి చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సూచించారు.

శింగనమల : హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వైసిపి బస్సుయాత్ర పేరుతో బుక్కరాయసముద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోరంట్ల మాధవ్ తెలుగుదేశం, జనసేన పార్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. త్వరలో చంద్రబాబు చనిపోతాడని వ్యాఖ్యానించడం సరైన పద్ధతి కాదన్నారు. ఎంపీ ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.





టిడిపి అధినేత చంద్రబాబుపై హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలు క్షమించరానివని మాజీ జడ్పిటిసి అమ్మలదిన్నె శాలిని శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. నీవెంతో.. నీ బతుకేంటో ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

రాజమండ్రి కారాగారంలో చంద్రబాబుకు ప్రాణహాని

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌సిపి అధికారంలోకి వచ్చాక అరాచక పాలన నడుస్తోందని, అప్రజాస్వామ్యకంగా వ్యవహరిస్తూ, రాష్ట్రంలో ప్రతిపక్షాలను అనగ తొక్కుతున్నారు, ముఖ్యమంత్రి ఆత్మ విమర్శ చేసుకోవాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. శుక్రవారం టిడిపి అనంతపురం అర్బన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి కారాగారంలో చంద్రబాబు భద్రతపై అనేక అనుమానాలు ఉన్నాయని, జడ్జికి అందించిన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. డ్రోన్ కెమెరాతో బాబు కదలికలను పరిశీలిస్తున్నారని, ఒక ఖైదీ పెన్ కెమెరాతో తిరుగుతున్నారని, చంద్రబాబుకు ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి బాధ్యత



మాట్లాడుతున్న వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

వహించాలన్నారు. అక్కడ గంజాయి స్మగ్లర్లు, నక్సల్స్, కరుడుగట్టిన 750 మంది నేరస్తులు ఉన్నారని, బాబును వెంటనే ఇతర రాష్ట్రాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఎంపీ గోరంట్ల మాధవ్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నాడని, అదృష్టం కలిసి వచ్చి ఎంపీ అయ్యావని హుందాగా మాట్లాడాలని, జగన్ రెడ్డి మెప్పుకోసం నీవు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు ఛీ కొడతారని, నీ భాష ఎలా ఉంటుందో నీ కుటుంబ సభ్యులను అడగాలని హితవు పలికారు. రేపు అధికారంలోకి వస్తే చంపేస్తానంటావా నీవు శతిమించి మాట్లాడుతున్నావు. జిల్లా ప్రజలు క్షమించరన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రధానమంత్రి కేంద్రమంత్రి జోక్యం చేసుకోవాలని, రాజమండ్రి జైలు సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు.

పలువురు టిడిపిలో చేరిక



వైసిపిలోకి చేరిన వారితో టిడిపి నాయకులు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని భగత్‌సింగ్ కాలనీకి చెందిన 30 వైసిపి కుటుంబాలు టిడిపి నాయకులు బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా బాలాజీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలోకి చేరిన వారిలో బోయ చిన్నేపల్లి హరి, నాగలక్ష్మి, వేణు, అనూషా, ఆది, రాయమ్మ, లక్ష్మన్న, లక్ష్మీదేవి, లక్ష్మన్న, మురళి, చెన్నరాయుడు, ఉమేష్, ఉపేంద్ర, చిన్నరాయుడు, సురేష్, శారదమ్మ, వసూరమ్మ, అక్కులప్ప, అంజనమ్మ, శివ, సంజప్ప, వెంకటలక్ష్మి, రాధమ్మ, ఎం.లక్ష్మన్న, శ్రీలక్ష్మి, గంగమ్మ, గంగమ్మ, బేబీ, రంగనాథ్, నాగేంద్ర, సర్దా కామాక్షి, నాగేంద్ర, తదితరులు ఉన్నారు.

గుత్తి : మండలంలోని టి.కొత్తపల్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఆర్.హరినాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం వైసిపి, జనసేనకి చెందిన 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. గ్రామానికి చెందిన రామాంజనేయులు, సుదర్శన్, బాలరాజు, చిన్న ఓబయ్య, హరికృష్ణ, రంగస్వామి,రామాంజనేయులు, కార్తీక్, హరిప్రసాద్ యాదవ్, బ్రహ్మయ్య, మధు, వీరితోపాటు మరో మూడు కుటుంబాలు టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బర్దివలి, నాయకులు శ్రీకాంత్ చౌదరి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాసులు, దిల్కాశీనా, చిన్నరెడ్డి యాదవ్, బోర్ వెల్ శివ, మాజీ డీలర్ రమణ, పి.సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

లాభదాయకమైన గొర్రెలను పెంచాలి



మాట్లాడుతున్న అధికారులు

పుట్లూరు : కాపరులు లాభదాయకమైన గొర్రెలనే పెంచాలని ప్యాపిలి గొర్రెల పెంపకందారుల శిక్షణా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ట్రైనర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గొర్రెల పెంపకంలో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పెంపకం చేపట్టే రైతులు జాతి లక్షణాలు కలిగిన విత్తన పొట్టేళ్లు ఉండేలా చూసుకోవాలన్నారు. వ్యాధి బారిన పడిన జీవాలను మంద నుంచి వేరు చేసి చికిత్స అందించాలన్నారు. తద్వారా గొర్రెల మరణాల శాతం తగ్గించుకోవచ్చున్నారు. గొర్రెలలో పారుడు వ్యాధి, గాలికుంటు వ్యాధి, చిటుక రోగం, బొబ్బ వ్యాధి, నీలి నాలుక, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్, నట్టల నివారణ, పిరుదులు, మిన్నల్లులు నివారణ వంటి వైరస్‌లు సంక్రమించే అవకాశం ఉంటుందన్నారు. ఆయా వ్యాధుల నివారణకు డాక్టర్ కె.శ్రీనివాసులు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఖాదీర్‌బాషా, స్థానిక పశు వైద్యాధికారిణి నాగ సువర్ణ, గొర్రెల పెంపకందారులు, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు పాల్తూరు క్రీడాకారులు

ఉరవకొండ : అనంతపురం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అండర్-17, 14 బాల బాలికల విభాగాల పోటీలో విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు ప్రభుత్వ హైస్కూల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, రమేష్‌బాబు తెలిపారు. ఈ పోటీల్లో జిల్లావ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు పాల్గొనగా పాల్తూరు హైస్కూల్‌కు చెందిన క్రీడాకారులు అండర్-17 విభాగంలో అభిషేక్, ఉమేష్‌కుమార్, స్వామి, శాంతి, మేఘన, సుకన్య, అండర్-14 విభాగంలో నందు, వినయ్, జుబేదాబాను, శశికళ, ప్రియాంక అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది శ్రీనివాసరావు, ఎర్రిస్వామి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంట పాత్రలు, సామగ్రి పంపిణీ

నార్పల : మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు మండల విద్యాధికారి కార్యాలయం నుంచి సిఎస్‌డిటి రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం వంట పాత్రలు, సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సిఎస్‌డిటి మాట్లాడుతూ మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నిష్పత్తిని బట్టి వంట పాత్రలు, సామాగ్రి రావడంతో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, శివ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వం

గుంతకల్లు రూరల్ : వైసిపి ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతుసంఘం జిల్లా కార్యదర్శి బి.గోవిందు విమర్శించారు. గురువారం మండల పరిధిలోని ఎన్.కొట్టాల, దోసలోడికి, గుండాల, అమీన్‌పల్లి తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన వేరుశెనగ పంట పొలాలను సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే వైసిపి వారికి చేసింది శూన్యమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతు భిక్షగాడుగా మారాడన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళ తెరవకపోతే వచ్చే ఎన్నికల్లో రైతుకుటుంబాలు బుద్ది చెబుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, మండల కార్యదర్శి రాములురాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రైతుసంఘం నాయకులు ఉమర్ బాషా, వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్‌నాయక్, గురుస్వామి, ఎన్.కొట్టాల బాషా, తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు 'ఉపాధి' పనులు కల్పించాలి

పెద్దపప్పూరు : వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు, కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించిన వలసలను నివారించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని అమ్మలదిన్నె గ్రామ సచివాలయ కార్యదర్శి కృష్ణవేణికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి భోగతి రమేశ్‌రెడ్డి, ఎపి వ్య.కా.సం మండల కార్యదర్శి అమ్మలదిన్నె కుళ్లాయప్ప, సిపిఐ మహిళా మండల కార్యదర్శి కుళ్లాయమ్మ, గ్రామ కమిటీ మెంబర్ నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.